క్లుప్తంగా

అయ్యప్ప స్వామి పడిపూజ


అయ్యప్ప స్వామికి నమస్కరిస్తున్న పూజ స్వామి శ్రీనివాసులు

అలంపూర్ రూరల్: అలంపూర్ పట్టణంలోని వాసవికన్యకా పరమేశ్వరి ఆలయ సమీపంలోని స్వామి శ్రీనివాసులు ఇంట్లో గురువారం అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు. గురు స్వాములు లక్ష్మీనారాయణ, ఎల్లయ్య, రఘు స్వామి ఆధ్వర్యంలో మాల ధరించిన అయ్యప్ప స్వాములు భజన భక్తి పాటలను పాడారు. వినాయకుని, కుమార స్వామి అయ్యప్పలకు అష్టోత్తర అర్చన చేశారు, అయ్యప్ప స్వామి 18 మెట్లను అందగంగా పూలతో అలంకరించిన మెట్లకు ప్రత్యేక పూజలను నిర్వహించి, స్వామి వారికి నివేదన పెట్టి, పెటతుల్లి ని ఆడారు. అయ్యప్ప స్వాములు అయ్యప్ప స్వామికి హరిహరసనం, పవలింపు చేసి పూజ కార్యక్రమాలకు పరిసమాప్తి పలికి బిక్ష ఏర్పాటు చేశారు. మాలధరించిన అయ్యప్ప స్వాములు కృష్ణ, రాము, నవీన్, శ్యామ్, రంగ, విజయ్ శ్రీనివాసులు, తదితర స్వామలు , భక్తులు అధిక సంఖ్యలో పూజలో పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం


కాలిపోయిన వస్తువులు

అయిజ: షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బింగుదొడ్డి గ్రామానికి చెందిన గొల్ల నరసింహులు బుధవారం ఉదయం తన ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీశైలంకు వెళ్లారు. గురువారం తెల్లవారుజామున ఆయన ఇంట్లో షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగాయి. అది గమనించిన చుట్టుపక్కల ఇండ్ల వారు కాలిపోతున్న ఇంటి తలుపులు పగులగొట్టి మంటలు ఆర్పారు. అప్పటికే ఇంట్లో ఉన్న ఫ్రిడ్జ్, ఎల్ఈడీ టీవీ, ఇన్వర్టర్, విలువైన దుస్తులు కాలి బూడిదయ్యాయి. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రమాదకర బావిని పూడ్చివేయాలి

మాగనూర్: మండల పరిధిలోని పర్మన్‌డొడ్డిలో గ్రామ మధ్యలో ప్రధాన రహదారి పక్కన ఓ పురాతన బావి ప్రమాదకరంగా ఉంది. బావి చుట్టు ముళ్లపొదల, చెత్తచెదారం పేరుకుపోవడంతో అసలు అక్కడ బావి ఉన్నట్లు గుర్తించడానికి అవకాశం కూడా లేకుండా పోయిందని గ్రామస్తులు అంటున్నారు. దీంతో మూగజీవాలు, చిన్నారులు ప్రమాదాల బారిన పడుతున్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదకర బావిని పూడ్చివేయాలని కోరుతున్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు



నర్వ: కార్తీక మాసం సందర్భంగా నర్వ శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పూజారులు ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం, బిల్వార్చన నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో కార్తిక దీపారాధన చేసేందుకు వచ్చిన భక్తులకు తరలివచ్చారు. దీంతో పాటు స్వామి వారికి బిల్వ దళాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పూజారులు మాట్లాడుతూ కార్తీక మాసంలో శివుడికి ఆరాధిస్తే సకల సంతోషాలు ప్రాప్తిస్తాయని పేర్కొన్నారు. మహిళలు దీపారాధన చేయడం ద్వారా వారికి అంతా మంచే జరుగుతుందని తెలిపారు.

రద్దీగా రహదారులు

కల్వకుర్తి టౌన్: అసెంబ్లీ ఎన్నికలు సందర్భంగా పట్టణంలోని రోడ్లు రద్దీ దర్శనమిచ్చాయి. ఆర్టీసీ బస్సుల పైన ఎక్కి ప్రయాణించారు. ఓటేయడానికి వచ్చిన ఓటర్లతో పట్టణమంతా కిక్కిరిసింది. కల్వకుర్తి బస్టాండ్‌లో ప్రయాణికులతో నిండిపోయింది.




నారాయణపేట మండలం కోటకొండలో ఓటు వేయడానికి వేచిచూస్తున్న మహిళలు


అప్పక్‌పల్లిలో ఓటు వేయడానికి వృద్ధురాలిని తీసుకొస్తున్న సిబ్బంది


మరికల్ అప్పంపల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్న మహిళలు

ప్రశాంతంగా ఎన్నికలు


నారాయణపేటలో ఓటు వేసి సిరా చుక్కను చూయిస్తున్న వృద్ధ మహిళలు


నారాయణపేటలో ఓటు వేయడానికి క్యూలో నిల్చున్న ఓటర్లు


నారాయణపేటలో..

నారాయణపేట రూరల్ : మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో 28పంచాయతీలకు గాను 90 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 81,684లో పురుషులు 40,108, స్త్రీలు 41, 576 ఓటర్లుగా ఉన్నారు. గురువారం పోలింగ్‌లో 61,302మంది ఓటుహక్కును వినియోగించుకోగా 75 శాతంగా నమోదైంది. ఎంపీపీ అమ్మకోళ్ళ శ్రీనివాస్‌రెడ్డి అప్పక్‌పల్లిలో, జెడ్పీటీసీ అంజలి శేర్నపల్లిలో, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి సింగారంలో, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వేపూరిరాములు కోటకొండలో, కాంగ్రెస్ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీ సదాశివరెడ్డి జిలాల్‌పూర్‌లో, బీజేపీ మండల అధ్యక్షులు సాయిబన్న భైరంకొండలో తమ ఓటు వేశారు. అలాగే అమ్మిరెడ్డిపల్లిలో ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండా ఒకే పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడంతో ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. అప్ప క్‌పల్లిలో ఓటర్ల సంఖ్య తక్కువగా ఉండటంతో మధ్యాహ్నం 3గంటలకే పోలింగ్ కేంద్రం నిర్మానుషంగా మారింది.

మక్తల్ నియోజకవర్గంలో 76శాతం


ఓటరు స్లిప్పులు అందజేస్తున్న సిబ్బంది

మక్తల్: నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు ప్రశాంతంగా తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మక్తల్ నియోజకవర్గంలో 2,42,254 ఓటర్లు ఉండగా.. 1,85,845మంది ఓటుహక్కు వినియోగించుకోగా.. మరో 59,409మంది ఓటేసేందుకు దూరంగా ఉన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అధికారులు ప్రత్యేకాధికారి మయాంక్ మిత్తల్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఎస్పీ యోగేష్‌గౌతం, మక్తల్ సీఐ రాంలాల్, ఎస్ఐ పర్వతాలు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



మక్తల్లో క్యూలో నిలబడిన ఓటర్లు


ధన్వాడలో ..


మక్తల్‌లో..



మాగనూర్‌లో..

నర్వలో 80శాతం ఓటింగ్ నమోదు..
మండలంలోని ఆయా గ్రామాల్లో పోలింగ్‌శాతం 80శాతానికి పెరిగింది. ఎల్లంపల్లిలో అత్యధికంగా 87.42 శాతం నమోదై ఓటర్లు ఉత్సాహంగా ఓటుహక్కును వినియోగించుకున్నారు. మండలంలో 78శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాదిరెడ్డి, జలంధర్‌రెడ్డి దంపతులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఎస్ఐ కురుమయ్య పూర్తిగా బందోబస్తు నిర్వహించారు.

మరికల్‌లో 78.46 శాతం..
మరికల్: మండలంలోని పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ ప్రారంభం కాగానే ఓటర్లు కేంద్రాల వద్ద బారులు తీరారు. మండలంలో మొత్తం 23,705 ఓట్లకుగాను 18,599 ఓట్లు పోలింగ్ నమోదైనట్లు తహసీల్దార్ సునిత తెలిపారు. మొత్తం మండల వ్యాప్తంగా 78.46 శాతం నమోదైంది. అలాగే మక్తల్ నియోజకవర్గం పరిధిలోని చిత్తనూర్, కన్మనూర్, ఎక్లాస్‌పూర్, జిన్నారం గ్రామాల్లో మొత్తం 8382ఓట్లకుగాను 6919 ఓట్లు పోలింగ్ నమోదైంది. సమస్యాత్మకంగా ఉన్న ఈ గ్రామాల్లో ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మాగనూర్: మండలంలోని 25 పోలింగ్ బూత్‌ల పరిధిలోని గురువారం నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ కొనసాగింది. సాయంత్రం 5 గంటల వరకు క్యూలైన్‌లో నిలబడ్డవారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికారులు అన్నిరకాల సౌకర్యాలు కల్పించడంతో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని తెలిపారు. పలు ప్రాంతంలో ఎమ్మెల్యే అభ్యర్థులు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

ఊట్కూర్‌లో 68శాతం పోలింగ్ నమోదు..
ఊట్కూర్: మండలంలోని 44272మంది ఓటర్లకుగాను 30389మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 68శాతం పోలింగ్ నమోదైనట్లు తహసీల్దార్ శివశ్రీనివాస్ తెలిపారు. మండలంలోని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి, బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వర్కటం జగన్నాథ్‌రెడ్డి, స్వతంత్ర్య అభ్యర్థి అనిల్‌కుమార్‌లు మండలంలోని పలు గ్రామాలను తిరిగి ఓటర్ల సరళిని పరిశీలించారు.

కృష్ణా : మండలంలోని ఆయా గ్రామాల్లో పోలింగ్ శాతం 80శాతానికి పెరిగింది. మండలంలో 78శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ గ్రామాల్లో ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

దామరగిద్ద: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం మండలంలోని మొత్తం 53 పోలింగ్ కేంద్రాల్లో 43742 ఓటర్లుకు గాను 35267 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. సమస్యాత్మకంగా ఉన్న ఈ గ్రామాల్లో ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ధన్వాడ: మండలంలోని గురువారం నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో మొత్తం 29845ఓట్లు ఉండగా వీరికోసం 39 బూత్‌లను అధికారులు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి పర్ణికారెడ్డి మండల కేంద్రంలోని 220 బూత్‌లో ఆమె ఓటుహక్కును వినియోగించుకున్నారు. మండలంలో ఎక్కడ ఎలాంటి గోడవలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

మద్దూరు, కొత్తపల్లి మండలాల్లో..
మద్దూర్: ద్దూరు, కొత్తపల్లి మండలాల్లో 65 బూత్‌లలో కలిపి 56,052మంది ఓటర్లకు గాను 45,253మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఖాజీపూర్, దప్పుట్‌గట్, నందిగామ, తదితర గ్రామాల్లో 5 గంటలలోపు పోలింగ్ బూత్‌లలో క్యూలైన్లు నిల్చొని ఓటుహక్కును వినియోగించుకున్నారు. రాత్రి 8గంటల వరకు ఖాజీపూర్, దుప్పట్‌గట్ గ్రామాల్లో ఓటింగ్ కొనసాగింది.


నర్వలో వీల్‌చైర్‌లో వృద్ధురాలిని ఓటు వేసేందుకు తీసుకెళ్తున్న సిబ్బంది

కోస్గిలో 86 శాతం..

కోస్గి: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి కోస్గి మండలంలో 86 శాతం ఓటింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఉమ్మడి కోస్గి మండలంలో మొత్తం 33932 ఓట్లకుగాను 86 శాతం ఓటింగ్ నమోదు కాగా 29124 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని తొమ్మిది పోలింగ్ కేంద్రాల్లో 90 శాతం ఓటింగ్ నమోదుకాగా గ్రామాల వారిగా పరిశీలిస్తే కొత్తపల్లిలో అత్యధికంగా 95 శాతం ఓటింగ్ నమోదు కాగా అత్యల్పంగా కోస్గి పట్టణంలోని 149 పోలింగ్ కేంద్రంలో కేవలం 60 శాతం మాత్రమే ఓటింగ్ నమోదైంది.

మున్సిపల్ పరిధిలో..
నూతనంగా ఏర్పడిన కోస్గి మున్సిపల్ పరిధిలో 73 శాతం ఓటింగ్ నమోదైంది. మున్సిపల్ పరిధిలో మొత్తం 18836 మంది ఓటర్లకుగాను 13812మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మున్సిపల్ పరిధిలో అత్యధికంగా పోతిరెడ్డిపల్లి 152 పోలింగ్ కేంద్రంతోపాటు మల్‌రెడ్డిపల్లి 155వ కేంద్రంలో 88 శాతం ఓటింగ్ నమోదైంది. అతి తక్కువగా కోస్గి పట్టణంలోని 149వ పోలింగ్ కేంద్రంలో కేవలం 60 శాతం ఓటింగ్ నమోదైంది. అలాగే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కొడంగల్ నియోజకవర్గంలో గురువారం అభ్యర్థులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి మీర్జాపూర్‌లో భార్య శృతిరెడ్డి, కుమారుడు, కూతురుతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కొడంగల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో భార్య, కూతురుతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. బీజేపీ అభ్యర్థి బంటు రమేష్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఓటుహక్కు వినియోగించుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మ్యాకల శిరీష మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పోలింగ్‌కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.


కోస్గిలో ఓటింగ్ కోసం క్యూలో నిలుచున్న ఓటర్లు

పడకేసిన పారిశుద్ధ్యం

మాగనూర్: మండలంలోని తళంకేరిలో పారిశుద్ధ్యం పడకేసింది. గ్రామంలోని పలు కాలనీలో మురుగునీరు రోడ్డుపై ప్రవహించడంతోపాటుగా గ్రామంలోని ఇళ్లమధ్య ఉండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. కనీసం ఇళ్లలో నుంచి బయటకు రాలేని పరిస్థితి ఉందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.


మాగనూర్‌లో క్యూలో నిల్చున్న ఓటర్లు


మరికల్‌లో..


మందిపల్లిలో ..


దామరగిద్దలో క్యూలైన్‌లో మహిళలు


మద్దూరులో ఓటు వేయడానికి క్యూలైన్‌లో ఉన్న ఓటర్లు

అయ్యప్ప దీక్ష స్వీకరణ

గండేడ్/మహమ్మదాబాద్: మహమ్మదాబాద్ మండల కేంద్రం శివారులో కాంతిమల శిఖర, అయ్యప్పస్వామి కొండపై గురువారం పలువురు భక్తులు అయ్యప్పస్వామి దీక్షను స్వీకరించారు. మహమ్మదాబాద్ మండలంతో పాటు గండేడ్, హన్వాడ మండలాలకు చెందిన భక్తులకు అయ్యప్పస్వామి మాలాధారణ చేశారు. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



పలువురిపై కేసు నమోదు

గద్వాల క్రైం: ఓటర్లను ప్రలోభాలతో తమ పార్టీ అభ్యర్థికి ఓటు వేసేందుకు నగదు పంపిణీ చేస్తున్న ఆరుగురిపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. బుధవారం రాత్రి షేరిల్లివీధి, గంటవీధి, సుంకులమ్మ మెట్టు, చింతలపేట, నవరంగ్ థియోటర్ ప్రాంతాల్లో ఓటర్లకు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు డబ్బులు పంచుతున్నట్లు గుర్తించి వారి నుంచి రూ.లక్ష 11వేల నగదును సీజ్ చేసి ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కచ్చరహదారి బీటీగా మారేదెన్నడు?

అమరచింత: పట్టణంలోని భగత్‌సింగ్ విగ్రహం నుంచి మూలమళ్ల వరకు ఉన్న కచ్చరహదారిని బీటీగా మార్చాలని పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం దక్కడం లేదు. సుమారు ఐదున్నర కిలోమీటర్ల మట్టి రహదారికి బీటీ కోసం ప్రభుత్వం పలు దఫాలుగా నిధులు మంజూరు చేయడం, పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్లు నిధులు సరిపోవని వెనక్కి వెళ్లడంతో పనులు మరుగున పడుతున్నా యి. ఇరు గ్రామాల ప్రజలతో పాటు రైతులకు ఎంతో ఉపయోగ పడే రహదారి కావడంతో బీటీగా మా ర్చాలని ఇరు గ్రామాల రైతులు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నారు. అమరచింత ఎత్తిపోతల పథకం ఆయకట్టు అధిక భాగం ఇరుగ్రామాల మధ్య ఉండటంతో ఎత్తిపోతల సంఘం డైరెక్టర్లు, రైతులు రహదారిని సీసీగా మార్చమంటూ పీజేపీ అధికారులకు గతంతో విన్నవించారు. రైతుల విన్నపానికి స్పందించిన ఇరిగేషన్ అధికారులు రహదారి పరిశీలించేందుకు వచ్చి పరిస్థితులను అంచనా వేశారు. వీటి కోసం సీసీ రహదారి నిర్మించాలని నిధులు మంజూరు చేశారు. ఇరిగేషన్, అధికారులు స్పందించి హదారి రూపురేఖలు మార్చాలంటూ కోరుతున్నారు.


అమరచింత నుంచి మూలమళ్లకు వెళ్లే కచ్చరహదారి